## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్.రవి కుమార్

## సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.285/2016

**తీర్పు:**

XIII అదనపు జిల్లా న్యాయమూర్తి, నరసరావు పేట, వారు ఒ.ఎస్.నెం.269/2005లో ఈ.పి.నెం.17/2010 లోని ఐ.ఏ.నెం.41/2015లో తేది.19-02-2016 నాటి ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

ఇ.పి.నెం.17/2010లో తేది.07-10-2004 ఏక పక్ష ఉత్తర్వును రద్దు చేయుటకు చర్యలు కొనసాగించుటకు అనుమతి కొరకు ప్రస్తుత 4 మరియు 5 కోర్టు నిర్ణీత రుణగ్రస్తులైన,(జడ్జిమెంట్ డెప్ టర్స్) అప్పీలు దారులు, సి.పి.సి. ఆర్డర్ XXI రూల్ 105 మరియు 106 క్రింద దరఖాస్తు దాఖలు చేసెను.

ఒ.ఎస్.నెం.269/2005 డిక్రీ అమలు కొరకు ఇ.పి.దాఖలు చేయబడినదనియు మరియు అది అమలు ప్రక్రియలో తొలగించబడినట్లు వారికి తెలియవచ్చినదనియు వారి పక్షములో వారికి ధృడమైన కేసున్నదనియు, అందువలన తేది.07-10-2004న ఏక పక్ష ఉత్తర్వును రద్దు చేయుటకు అర్హమైనదని, అప్పీలు దారులు వాదన చేసెను.

అమ్మకపు నిబంధనలు చాలా కాలం క్రిందట అనగా 18-02-2011న పరిష్కరించబడినవనియు మరియు 19-12-2012 న కోర్టు నిర్ణీత ఋణగ్రస్తుడు(జడ్జిమెంట్ డెప్ టర్) లేవనెత్తిన అభ్యంతరములు తిరస్కరించబడినవనియు మరియు అప్పటి నుండి అది అమ్మకమునకు వచ్చుచున్నదనియు మరియు సమయం ఇవ్వబడినప్పటికి, అప్పీలుదారులు వారి

ప్రమాణ పత్రమును వేయలేదనియు మరియు, అందు వలన అది 07-10-2004 తొలగించబడినవనియు చివరకు అమ్మకమునకు ఉత్తర్వు ఇవ్వబడేననియు అప్పీలు దారుని, ప్రమాణ పత్రములోని వాంగ్మూములను వివాదము చేయుచూ డిక్రీ దారుడు ప్రతివాదము చేసెను.

ఇరు కక్షిదారుల యొక్క వాద ప్రతివాదములను పరిగణించుచూ, అప్పీలు దారులు, 07-10-2004న వారి గైర్హాజరీకి తగిన కారణము చూపుటలో విఫలమైనదని ట్రయల్ కోర్టు నిర్ణయించుచూ, దరఖాస్తును కొట్టివేసెను.దీని వలననే వ్యధితులైన ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

ఇరువైపుల వాదనలు విన్నాము.

కేసు సాక్ష్య ప్రత్రములను పరిశీలించినాను.రికార్డు ప్రకారం, అప్పీలు దారులు ఇ.పి.లో వారి హాజరీని 23-09-2014న వేసినట్లు కనుపించు చున్నది, ఆ తర్వాత, ప్రమాణ పత్రము దాఖలును 07-10-2014నను వాయిదా వేయబడినది. 4 మరియు 5 కోర్టు నిర్ణీత ఋణగ్రస్తులైన, ప్రస్తుత పిటిషనర్లు ఎటువంటి ప్రమాణ పత్రములను దాఖలు చేయలేదు, మరియు వారు ఎక్స్ పార్టీగా చేయబడినారు మరియు కేసు 14-10-2014న వేయబడినది మరియు ఆ తేది నుండి 30-10-2014కు వాయిదా పడినది మరియు చివరిగా 22-12-2014న అమ్మకం నిర్వహించబడినది.

ఈ దరఖాస్తు 29-12-2014న ఆస్తి అమ్మకం జరిగిన తరువాత మాత్రమే అనగా అమ్మకం చర్యలు జరిగిన ఒక వారం తరువాత దాఖలు చేయబడినది.

దరఖాస్తును బలపర్చునదిగా వేసిన ప్రమాణ పత్రమును పరిశీలించిన దానిని బట్టి ప్రతివాది 22-12-2014న కోర్టులో హాజరయ్యేననియు అప్పీలు దారుడు ప్రతివాదన చేసెను. మరియు అది నిజంగానే వాస్తవమైనట్లైతే, క్రయము నిర్వహించుటకు వారు ఎందువలన అభ్యంతరము పెట్టలేదో, అప్పీలుదారుల నుండి ఎటువంటి వివరణ లేదు లేక ఆ రోజున ఏక పక్ష ఉత్తర్వును రద్దు చేయుటకు వారు దరఖాస్తు వేయలేదనియు

అప్పీలుదారుడు ప్రతివాదన చేసెను.అప్పీలు దారుల ప్రవర్తనను పరిశీలించిన మీదట మొదటి నుండి వారి కేసును శ్రద్ధగా నడిపించలేదని విచారణ కోర్టు పరిశీలనను నమోదు చేసెను మరియు వారు ప్రొసీడింగుల యొక్క తెలిసి ఉన్నారు.ఇంకా, ఏక పక్ష ఉత్తర్వు రద్దును అప్పీలుదారులు కోరినప్పుడు, వారిని ఎక్స్ పార్టీగా చేసిన రోజున వారి గైర్హాజరీకి తగిన కారణము చూపవల్సిన బాధ్యత వారిపై ఉండును. 07-10-2014న కోర్టుకు ఎందుకు హాజరు కాలేదో, ఉన్నది మరియు 29-12-2014 వరకు ఏక పక్ష ఉత్తర్వును రద్దు కొరకు, దరఖాస్తు వేయుటకు చర్యలు ఎందుకు చేపట్టలేదో మొత్తం ప్రమాణ పత్రం మౌనంగా ఉన్నది.07-10-2014న వారి గైర్హాజరీకి ఏవివరణ లేనప్పుడు, చాలినంత కారణమును పరీక్షించు ప్రశ్నతలెత్తుదు మరియు విచారణ కోర్టు సరిగానే దరఖాస్తును కొట్టి వేసినది మరియు, విచారణ యొక్క పరిశీలనలో జోక్యం చేసుకొనుటకు పూర్తి ఆధారములు లేవు.

ఈ కారణముల వలన, అప్పీలులో యోగ్యత లేదనియు మరియు కొట్టి వేయబడుటకు బాధ్యత వహిస్తుందని నా అభిప్రాయం.

ఆ ప్రకారంగా ఈ అప్పీలు కొట్టివేయబడినది.ఖర్చులు లేవు.

ఈ అప్పీలు పరిష్కరించబడిన క్రమంలో ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉన్నట్లయితే అవి కొట్టివేయబడినవి.

-

------------------

న్యాయమూర్తి ఎస్.రవి కుమార్

తేదీ 5-8-2016.